

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

బుధవారం,30 ఏప్రిల్ 2025


కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

# మత్స్యకార జీవితాలలో వెలుగులు నింపిన చంద్రబాబు

## మత్స్యకార పరిహారం పెంపు పట్ల బోట్ల ర్యాలీతో ధన్యవాదాలు తెలిపిన కొండబాబు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రతీఏటావేట విరామ సమయంలో మత్స్యకారులకు అందించే వేట నిషేధ పరిహారాన్ని 10 వేల నుంచి 20 వేలకు పెంపు పట్ల కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరానికి చెందిన బోటు యజమానులు, మత్స్యకార లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఉప్పు టేరులో బోటులతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక ఏటిమొగ రోడ్డులో ఉన్న బోటు యజమానుల కార్యాలయంవద్ద నుంచి జగన్నాధపురం వంతెనవరకు ఉప్పుటేరు గుండా బోట్లతో మత్స్యకారులు ఆనందం వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు ప్రకటించారు.అనంతరం వనమాడి కొండబాబుపై బోటు యజమానులు, లబ్ధిదారులు, పూల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రతి ఒక్కరికి 20 వేల రూపాయలు చొప్పున వారి ఖాతాలలో వేసి వారి జీవితాలలో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 217 జీవోను అడ్డగోలుగా తెచ్చి వారి జీవితాలను అంధకారంగా మార్చిందని దానిని రద్దు చేసి మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో మత్సకారులకు గత ప్రభుత్వం కేవలం 10 వేల రూపాయలు మాత్రమే ఖాతాలలో జమ చెయ్యగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం 20 వేల రూపాయలు చొప్పున మత్స్యకార సోదరుల ఖాతాలలో జమ చెయ్యడం జరిగిందని,గతప్రభుత్వం లబ్ధిదారులు ఇతర లబ్దిని పొందుతూన్నారనే వంకతో వారికి మత్స్యకార భరోసాను అందకుండా, పరిహారం ఇవ్వకుండా మాయమాటలతో మోసం చేశారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతీ మత్స్యకార సోదరులకి లబ్ధిని అందజేసిందని, ఒక్క కాకినాడ నగరంలోనే 390 బోట్లు ఉన్నాయని వారిలో నాలుగువేలమంది లబ్ధిదారులు ఉన్నారని,ప్రతీఒక్కరికి మత్స్యకార భరోసాను అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు నేడు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోటు యజమానుల సంఘం అధ్యక్షులు సంగాని నాగేశ్వరరావు,అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడిరాజు,మల్లాడిరాజు,బలసాడి రంగారావు, నాటి బాబులు, తుమ్మల రమేష్, పినపోతు రాము, పినపోతు జీవ రత్నం, మూగు రాజు, పాలెపు ధర్మారావు, ఏరిపిల్లి రాము,వోలెటి పాండు రంగడు, చోడిపిల్లి సతీష్,సంగాని బుజ్జి, చింతాపేర్రాజు, పట్టా ధనలక్ష్మి, మాదే అంద్రియ్యా, ఆరదాడి శివ,అంగాడి దుర్గారావు,చెక్కాలక్ష్మణ్,లంకేనూకరాజు, కొంపెల్ల రాంబాబు, జంతాడు బుజ్జి, ఆనంద్, మేరుగు రాజన్న, టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు,రామలింగరాజు,ఒమ్మిబాలాజీ, తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగ పింఛన్లు తనిఖీ కోసం సదరం క్యాంపులు

– ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పనపై దిశా నిర్దేశం
–జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ..



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ కు తగిన ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. విశిష్ట ప్రతిభావంతులు వైకల్యం ధృవీకరణ పత్రం జారీ కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. మంగళ వారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టర్‌క్యాంపుకార్యాలయంలో గవర్నమెంట్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రిన్సిపల్,సూపరిండెంట్, ఇతర సమన్వయ శాఖల అధికారులతో జిజిహెచ్,సదరం క్యాంపు అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలకుమెరుగైన వైద్యసదుపాయాలు అందించేందుకు ప్రభుత్వ సాధారణ

- తరువాయి 2లో..

# తెలుగుదేశం గ్రామ కమిటీలను నియమించాలి





## - ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అన్ని మండలాలలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలను నియమించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజ్ఞప్తి చేశారు.

రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అధ్యక్షతన రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 11మండలాల తెలుగు దేశం పార్టీ ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుఆదేశాలు మేరకు రంపచోడవరంఏజెన్సీడివిజన్‌లో7 మండలాలు, చింతూరు డివిజన్ పరిధిలోని 4మండలాలు మొత్తం 11 మండలాల్లో సమావేశానికి హాజరైన ముఖ్య నేతలు ప్రతీ పంచాయతీలో నూతనంగా తెలుగుదేశం పార్టీగ్రామకమిటీలను నియమించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మఠం విజయభాస్కర్,లోతా లక్ష్మణరావు, దంతులూరి శివాజీ, 11 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు,క్లస్టర్,యూనిట్ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత సంఘాలకు రుణాలు మంజూరు

## - కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** చేనేత సహకార సంఘాలు గ్రామీణ పేదల అవసరాలను తీరుస్తూ గ్రామీణాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌తెలిపారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో 19చేనేత సహకార సంఘాలకు 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.12కోట్ల45లక్షల 50 వేలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రుణాల మంజూరుకు ఆమోదముద్ర వేశారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న23చేనేత సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సాహకాలుఅందించివారి అభివృద్ధికి హితోదికంగా సహకరించాలన్నారు. జాతీయ హ్యాండ్లూమ్స్ కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ద్వారా నూలు, రంగురసాయనాలనుతదితర సామాగ్రి 50% రాయితీపై అందిస్తూ మేలు చేకూర్చాలన్నారు. ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు రుణాలు అందించడం తోపాటు సహకార సంఘాలు కూడా కార్మికులకు వ్యక్తిగతంగారుణాలుఅందించే అవకాశం కల్పిస్తూ తద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతి సాధించేలా కృషిచేయాలన్నారు. చేనేతసహకార సంఘాలు గ్రామీణ పేదల అభివృద్ధి అవసరాలను తీర్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయిన్నారు.సమాజంలో పేదలు తక్కువ ప్రాతినిధ్యం వహించే వారి ఆర్థిక ప్రయోజనాలను కాపాడతాయన్నారుచేనేత సంఘాల ఆర్థిక స్థితిగతులను ఉత్పత్తుల డిమాండ్ సప్లై అంశాలపై అధికారుల ద్వారాఆరాతీశారు. ఈకార్యక్రమంలోజిల్లాచేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు పెద్దిరెడ్డి, ప్రాంతీయ

- తరువాయి 2లో..

# కార్యకర్తల పూర్తి కుటుంబ బాధ్యత, ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదే





**– రూ.5 లక్షల చెక్కులు అందజేసిన మంత్రి కొలుసు పార్థసారధి**

**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** ఆగిరిపల్లి మండలంలో ఇటీవల వైద్యం చేయించుకున్న పలువురుకుటుంబసభ్యులనుమంగళవారం పరామర్శించి 10మంది బాధిత కుటుంబ సభ్యులకు రూ,5లక్షల చెక్కులను అందజేసిన రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గత కొన్నినెలల క్రితము చికిత్స పొందుతున్న కుటుంబాలను, కుటుంబ సభ్యులను పేరు పేరున పరామర్శించిన మంత్రి పార్టీ నుండి ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా ఇచ్చిన మంత్రి పార్థసారధి, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి త్వరలో ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి అన్న కొన్ని నెలల్లో కుటుంబాలకు రూ,5 లక్షల విలువ చేసే చెక్కులను అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు పార్టీకి మంత్రికి తమ కృతజ్ఞతను తెలియజేసారు,గత 20 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసిన ప్రతి కార్యకర్తకు, తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకొని కుటుంబ సభ్యుల అభివృద్ధి సంక్షేమానికి నావంతుసహాయ సహకారాలు అందజేస్తానని మంత్రి అన్నారు, చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొని ఎనలేని సేవ చేసిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అడుకొంటుందని మంత్రి అన్నారు,ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి,పలు వ్యక్తిగత పథకాలు అందేలా నావంతు సహయ, సహకారాలు అందిస్తానాని,మంత్రి అన్నారు.చెక్కులు అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు మంత్రివర్యులకు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు.

# సిపిఐని ఆదరించండి

**– జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** శ్రమజీవుల కోసం, కార్మిక కర్షక వర్గాల వారి కోసం నిరంతరం శ్రమిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీని ప్రజలు, కార్మికులు కర్షకులు ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సీతారాం ప్రసాద్ అన్నారు. ఈ రోజు స్థానిక సిపిఐ కార్యాలయం కపర్దిభవన్లో 33 వ వార్డు కడకట్ల పార్టీ శాఖ మహాసభ వి.మేరీ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుందని పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సమస్యలు పరిష్కరించి కార్మికులకు ఎన్నో చట్టాలు చేయడంలో ముందు ఉందని ఆయన అన్నారు. కానీ ఇవాళ అధికారంలో ఉన్న పాలకులు ధరలు పెంచుతూ పేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక వైఖరిఅవలంబిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు అన్నారు. వి మేరీ నీ నూతన శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడ మైనది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ పరిశీలించారు. బుధవారం 11 గంటల నుండి ఒంటి గంట వరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష ఈ కళాశాలలో జరగనుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను తాసిల్దార్ పరిశీలించి, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కళాశాలలోని నాలుగు బ్లాకులలో 1024 మంది విద్యార్థులు ఈ ఎంట్రన్స్ పరీక్షకు హాజరుకానున్నట్టు తాసిల్దార్ తెలిపారు.

# అభివృద్ధి ప్రదాత డిప్యూటీ స్పీకర్‌పై ఆరోపణలు తగవు



**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** ఉండి శాసనసభ్యులు,డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి కంకణం కట్టుకుంటే ఆయన చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక సిపిఎం నాయకులు ధూషిస్తున్నారని కుముదవల్లి గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటుచేసిన స్థానిక పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకోడేరు శివారు ఏఎస్ఆర్ నగర్‌లో ఆక్రమణల వల్ల పంట కాలువ కలుషితమై కుముదవల్లి గ్రామ ప్రజలకు సురక్షితమైన మంచినీరు లభించక ఇబ్బందిగా ఉందని ఎంతో కాలంగా కాలువల ప్రక్షాళన కోసం ప్రజా ప్రతినిధులకు వేడుకోగా కాలువ వెంబడి స్థలాలను ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుని వారు వాడే జలలను కాలువలోకి వదలడం వల్ల తాగు నీరు సాగునీరు కలుషితం అవడం వల్ల కాలువల వెంబడి నిర్మించుకున్న ఇళ్లను తొలగించాలని ప్రతిపాదన చేసి తొలగిస్తుంటే సిపిఎం పార్టీ వారు రాజకీయం చేస్తూ ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలకు మంచినీరు అందించాలని సదృద్దేశంతో ఎమ్మెల్యే పనిచేస్తుంటే ఎవరు అలా రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబోఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. వారు చేస్తున్న విమర్శలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజుల కాలువను ప్రక్షాళన చేయాలంటూ పార్టీలతీతంగా గ్రామస్తులు ఎమ్మెల్యే రఘురామకృష్ణకి మద్దతు పలుకుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, నాగేంద్ర వర్మ, సత్యనారాయణరాజు,రమేష్‌రాజు,రమణ,శంకరరెడ్డి, ఎర్రయ్య, పాండు రంగరాజు, నవీన్, బాబ్జి రాజు, దాసయ్య, వెంకన్న, యేసు, సత్యానందం,, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పింఛన్ల తనిఖీ కోసం సదరం క్యాంపులు

మొదటిపేజి తరువాయి

ఆసుపత్రి పరిధిలో మౌలిక సదుపాయాలు, మానవవనరులుకోసం తగినచర్యలు తీసుకోవాల న్నారు. ఆర్థోపెడిక్ విభాగంలో మెరుగైన వసతులు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. పిల్లల విభాగంలో వెంటిలేటర్ లు, కార్డియాలాజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు కోసం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ కు ప్రతిపాదనలు పంపాలన్నారు. అదే విధంగా ఇటీవల కాలంలో ఎక్కువ కుక్క కాటు కు చిన్నారులు వైద్య చికిత్స కోసం రావడం జరుగుతోందనీ డాక్టర్లు తెలిపారు. ఎక్కువ కుక్క కాటు లకి చెందిన నగరపాలక సంస్థ, పంచాయతీ పరిధిలో కేసులు నమోదు అవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలు, సిఫార్సులు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, ఉన్నత స్థాయి అధికారులకు పంపాలన్నారు. జిల్లాలో ఐదు చోట్ల ప్రత్యేక సదరం క్యాంపు లను నిర్వహించేందుకు ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. త్వరలో నిడదవోలు సీ హెచ్ సి పరిధిలో కూడా సదరం క్యాంపు నిర్వహణ కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. సదరం రీవెరిఫికేషన్ నిమిత్తం జిల్లాలో 32500 మంది దివ్యంగా పింఛన్లు తనిఖీ, రీ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తుండగా, ఇప్పటివరకు గత మూడు నెలల్లో 10500 పింఛన్లు తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, పి ప్రశాంతి తెలిపారు. ఇంకా సుమారు 21 వేల సామాజిక భద్రత పింఛన్లు తనిఖీ చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో శారీరక వైకల్యం, మానసిక వైకల్యం, కంటి చూపు లేని వారు, వినికిడి లోపం ఉన్నవారు, మల్టిపుల్ డిస్ఆర్డర్, అంగవైకల్యం కలవారు జిల్లాలో 32500 మంది ఉన్నారన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం, అనపర్తి, కడియం, కొవ్వూరు గోపాలపురం లో దివ్యాంగ పింఛన్ దారుల అంగవైకల్యం వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పటల్ లో ఇందు కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఏ రోజు సదరం క్యాంపునకు హాజరు కావాలో ముందుగా తెలియ జేయడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలో నిడదవోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కూడా సదరం క్యాంపు నిర్వహణ కోసం తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రానున్న మూడు, నాలుగు నెలల్లో మిగిలిన 21 వేల మందికి చెందిన రీ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఎమ్ .లక్ష్మీ సూర్యప్రభ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మీ, డిఆర్ డిఎపిడిఎన్‌వివిఎస్ మూర్తి, డీల్డివోలు పి వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సంఘాలకు రుణాలు మంజూరు

మొదటిపేజి తరువాయి

ఉపసంచాలకులు ధనుంజయ్, వీవర్స్ సర్వీసెస్ సెంటర్ సహాయ సంచాలకులుజ్ఞానశేఖర్, జిల్లా మానిటరింగ్ అధికారి హరిప్రసాద్, జిల్లాకో-ఆపరేటివ్‌ఆడిట్ అధికారి సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం మండలంలో మంగళవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది కురిసిన వర్షానికి మండలంలో పలుచోట్ల పల్లపు ప్రాంతాలు జలమయ మయ్యాయి పోలవరం నుండి కన్నాపురం వెళ్లే మార్గంలో ప్రగడపల్లి వద్ద భారీ వృక్షాలు ఈదురు గాలులకు నేలకొరకడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది ఈ వాహనాల రాకపోకల్లో 108 వాహనం కూడా చిక్కుకోవడంతో పలువురు స్థానికులు వృక్షాన్ని తొలగించి వాహనానికి మార్గం సుఖం చేశారు ఈదురుగాలులు భారీవర్షానికి తమ పంటలను కాపాడుకోవడానికి పట్టిసీమ గోటాల కొత్త పట్టిసీమ పోలవరం రైతులు కల్యాలలో ఆరబెట్టిన తమ వరి మొక్కజొన్న పంటలను బరకాలు కప్పి భద్రపరుచుకున్నారు ఈదురు గాలులకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజానీకం ఇబ్బందులకు గురయ్యారు

# రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాలి

- రెడ్ క్రాస్ సభ్యుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి
- సభ్యత్వ నమోదు కోసం క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ఆర్థిక వ్యవస్థ
- మే 8వ తేదీన రెడ్ క్రాస్ డే సందర్భంగా ఐ డొనేషన్ సెంటర్, రక్తదాన శిబిరం నిర్వహించాలి
- కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యొక్క కార్యకలాపాలను మరింత విస్తృత పరచాలని, ఇందు సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు & జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెడ్ క్రాస్ జిల్లా శాఖ అధికారులు, క్రియాశీలక సభ్యురాలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా రానున్న రోజుల్లో చేపట్టవలసిన కార్యక్రమాలు నిర్వహించడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాలని స్పష్టం చేశారు. అందులో భాగంగానే నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒక కార్యక్రమం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. జిల్లాలో బ్లడ్ బ్యాంక్ కోసం ప్రతిపాదనలు పంపాలని, ఇందుకు సంబంధించి అన్ని విధాలుగా జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా యూనిట్‌ను మరింత సమర్ధవంతంగా నిర్వహించే క్రమంలో సభ్యుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఆర్థిక లావాదేవీల కార్యకలాపాలు కోసం క్యూ ఆర్ కోడ్ తప్పనిసరి చేయాలని తెలియ చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి బ్యాంకు ఖాతా ప్రారంభించాలి అని పేర్కొన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ వాలంటీర్లు యాక్టివిటీ పెంచాలని, ప్రతి నెలా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టి అందులో ప్రజలలో రెడ్ క్రాస్ సొసైటీ పట్ల ఆసక్తిని కలిగించే విధంగా అడుగులు వేయాలన్నారు. ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ ఏర్పాటు కోసం మే 8వ తేదీన ఐ డొనేషన్ సెంటర్, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని తెలిపారు. మరింత విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించే ప్రతి ఒక్క విద్యార్థి జూనియర్ రెడ్ క్రాస్, యువత రెడ్ క్రాస్, వాలంటీర్ గా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ డొనేషన్ పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలనీ, ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులు కూడా సభ్యులుగా చేర్చేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ /రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక అధికారి ఎస్ సరళా వందనం, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామమూర్తి, డి ఆర్ డి ఏ పి డి ఎన్ వి ఎస్ మూర్తి, కలెక్టరేట్ ఏవో ఎండి అలీ, క్రియాశీలక సభ్యురాలు డాక్టర్ మహాలక్ష్మి, రెడ్ క్రాస్ యాక్టివిస్ పి రాంబాబు, డిప్యూటీ తహసిల్దార్ శాస్త్రి , తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప గురుకులంలో విద్యార్థులకు శిక్షణా శిబిరం

**తుని,మేజర్‌న్యూస్ :** తుని మండలం టి.తిమ్మాపురం యెడ్ల గార్డెన్ లో సంకల్ప గురుకులం వారి ఆధ్వర్యంలో పిల్లలకు నాలుగు రోజులు శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా పిల్లలకు యోగ, కరాటే, మార్షల్ ఆర్ట్స్, నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలు గురించి మరియు పిల్లలు మీద లైంగిక దాడులు, సి.పి.ఆర్ .పై అవగాహనా ఇలా పలు విషయాల్లో శిక్షణా తరగతులు నిర్వహించారు.శిక్షణ అనంతరం సంకల్ప గురుకులం వారు పిల్లలకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. అలాగే పిల్లలకు నాలుగు రోజులు నుంచి మంచి పౌష్టిక ఆహారం సమయానికి అందిస్తూ, జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ లకు దూరం గా ఉండాలని తెలియజేస్తూ వాటి బదులు ఫ్రూట్స్ తీసుకోవాలి అని సూచించారు. మంగళవారం చివరి రోజు సందర్భంగా పిల్లలు తల్లితండ్రులు మాట్లాడుతూ సంకల్ప గురుకులం వారి నిర్వహించిన కార్యక్రమం ద్వారా మంచి విషయాలు మీద పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది అని,ఇది మా పిల్లలకు భవిష్యత్తులో



ఎంతగానో ఉపయోగపడుతుంది అని శిక్షణ ఇచ్చిన సంకల్ప గురుకులం వారికీ ఎంతో ఆనంద భాష్పలతో కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఉగ్రవాదం అంతం చేయాలి




**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ పహల్గాం దాడిలో మృతుల ఆత్మకు శాంతి కలగాలంటే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని మంగళవారం స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో ఏలేశ్వరం మండలం మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. తొలుత ఊరేగింపుగా గ్రామంలో తిరుగుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలి, ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కలగాలి, వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలంటూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఎండి అధికార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే విభిన్నమతాల భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం భారతదేశమని పాకిస్తాన్ ఎన్ని కుట్రలు,, కుతంత్రాలు చేసిన భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీయ లేవని అన్నారు. ఈ విషయంలో పాకిస్తాన్తో యుద్ధానికి సన్నద్ధమైతే ముందు వరసలో మేముంటామని వారన్నారు. మోదీ తీసుకునే నిర్ణయానికైనా రాజకీయాలకతీతంగా ప్రతిభారతీయుడు కట్టుబడి ఉంటాడని వారన్నారు. మా దేశ మతాల మధ్య చిచ్చుపెట్టే ఏ దేశాన్ని అయినా ఎదుర్కోగల సత్తా మాకు ఉందని వారన్నారు. ఇప్పటికే మా దేశం నుండి పాకిస్తాన్ కు వెళ్లే నీటిని నిలుపుదల చేసి పాకిస్తాన్ కు సరైన సమాధానం కేంద్ర ప్రభుత్వం చెప్పిందని, సరిహద్దుల్లో బలగాల మోహరింపు చేసి పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ఎండగట్టేందుకు మా సైన్యం సిద్ధంగా ఉందన్నారు. ఇదే కోవలో ప్రతి భారతీయుడు పాకిస్తాన్పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నారంటూ వారన్నారు. ఈ కార్యక్రమంలో జెడి మొబైల్స్ ధనబాబు, సాయిదేవి ఎలక్ట్రానిక్స్ చంటిబాబు, లక్ష్మీ మొబైల్స్ ఫణి, అనుమొబైల్స్ రామకృష్ణ, రంగ మొబైల్స్ రంగ, శివ మొబైల్ శివ అలాగే యూనియన్ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాలీసెట్ పరీక్షకు బాగా సన్నద్ధం కావాలి




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 30న జరిగే పాలీసెట్ పరీక్షకు విద్యార్థులందరూ బాగా సన్నద్ధం అయ్యి బాగా వ్రాయాలని పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు తెలిపారు. పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్, భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత పాలీసెట్ కోచింగ్ ముగింపు సభ యాసలపు సూర్యారావు భవనంలో మంగళవారం బుద్దా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పరీక్షలకు శిక్షణ ఇచ్చి పాఠాలు బోధించిన బుద్దా శ్రీనివాస్, నీలపాల బాల మురళీకృష్ణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం



**కొత్తపేట,మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ కనబరిచి మండలంలో ప్రధమ స్థానంలో జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చదివిన సయ్యద్ రషీద్ బేగం 587 మార్కులు, ద్వితీయ,తృతీయ స్థానాల్లో వానపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు బి.వాణి శ్రీవిద్య 584మార్కులు, పి.లక్ష్మి ప్రనవ్య 578 మార్కులు సాధించిన విద్యార్డులను కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ దుస్సాలువాతో సత్కరించి మెమెంటోలను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్డులను ఉద్దేశించి ఆర్డీవో మాట్లాడుతూ ఇదే ఒరవడి కొనసాగిస్తూ ఉన్నతముగా పెరగాలని ఉద్బోదించారు.భవిష్యత్ ప్రణాళిక అడిగి విద్యార్డులకు తగు సూచనలు చేశారు.మంచి కెరియర్ ను ఎంచుకొని అత్యున్నత స్థానములో ఉండాలని సూచించారు.డా.అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకమును విద్యార్డులకు బహూకరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాదికారులు ఎమ్.హరి ప్రసాద్,కె.లీలావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.సత్యనారాయణ, కె.సత్య నారాయణ,ఉపాధ్యాయులు బి.శేషగిరి రావు మరియు మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసిన పోలీసులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి బస్టాండ్ వద్ద మంగళవారం స్థానిక పోలీసులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసంగిని దృష్టిలో పెట్టుకునిప్రయాణికులు, బాటచారులు, వాహన శోధకులు దాహార్తిను తీర్చేందుకు సిఐ సన్యాసి నాయుడు, ఎస్ ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిఐ సన్యాసి నాయుడు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రయాణికులకు, గ్రామస్తులకు మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నరసింహమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, టిడిపి సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్ది రాజు, ఎంపీటీసీ నల్ల సత్తిబాబు, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జి, టిడిపి నాయకులు భోజనపల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# చేయూత సంస్థ గౌరవ సభ్యులుగా రాష్ట్ర మంత్రి సుభాష్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సామాజిక సేవ కార్యక్రమాల నిర్వహణలో గత ఎనిమిది సంవత్సరాలుగా అద్భుతమైన సేవలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ కొనియాడారు. స్థానిక రెడ్ క్రాస్ భవనంలో చేయూత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని తలసేమియా వ్యాధిగ్రస్తులతో మంత్రి సంభాషించారు. క్రమం తప్పకుండా రక్తాన్ని సమకూర్చడంలో చేయూత చేస్తున్న స్వశ్చంద రక్తదాన శిబిరం అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని మంత్రి సుభాష్ కొనియాడారు.చేయూత స్వశ్చంద సేవా సంస్థ గౌరవ సభ్యత్వాన్ని మంత్రిసుభాష్‌కు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవి కుమార్,కార్యదర్శిఅలీమ్‌లు సంయుక్తంగా అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ చేయూత సంస్థ దేవాలయంగా పోలుస్తూ ఇంతమంది దేవుళ్ళు ఒకే ప్రాంగణంలో ఉండడం గొప్ప విషయం అని, పక్కవారి సుఖం కోసం నిత్యము ఆలోచించే వ్యక్తులని అభినందించారు. తమ ఉద్యోగాలు చేసుకుంటూ తమ సొంత నిధులతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి కొత్త జీవితాలను అందిస్తునా న్నరని మంత్రి కొనియాడారు. ఇటువంటి సంస్థ గౌరవ సభ్యత్వం పొందటం అదృష్టంగా భావిస్తున్నాను అని మంత్రి అన్నారు. చేయూత అభివృద్ధికి ప్రభుత్వపరంగానూ వ్యక్తిగతంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి ప్రకటించడం చేయూత సంస్థ సభ్యులకు నూతన ఉత్సాహాన్ని కలగజేసింది. రక్తదానం చేస్తూ తల సేమియా వ్యాధిగ్రస్తులకు కొత్తజీవితాలను అందించడం అంటే గొప్ప సేవగా మంత్రి ప్రస్తావిస్తూ పేరెంట్స్ కూడా చేయూత సేవలను వినియోగించుకొని తమ పిల్లలను ఆరోగ్యవంతులుగా చేసుకోవాల్సిందిగా మంత్రి పిలిపించారు. చేయూత వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలు కాలంలో సభ్యులు మరియు దాతల సహకారంతో సుమా రు ఎనిమిది కోట్ల రూపాయలు వ్యయంతోఅనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో రైతులకు పంటలతో పాటు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. రోటరీ చేయూత భవన్ లో సుమారు 40 మంది విద్యార్థులకు ఆశ్రయం కల్పించి వారి విద్యకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే కాక వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. స్వయం ఉపాధి కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్ అందజే యడంతోపాటు తమ సభ్యులలో ఉన్న ఉపాధ్యాయులు సహకారంతో ఉత్తమ విద్య బోధనకు ప్రత్యేక కృషి చేస్తున్నామని వివరించారు. ఆదిత్య విద్యాసంస్థ అధినేత శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి రాజ్యలక్ష్మి దంపతుల సహకారంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గత 1500 రోజులుగా రోగుల సహాయకులకు ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు .ఇటీవలే చేయూత సంస్థ సభ్యుల సహకారంతో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు మరియు రోగులు సహాయ కులకు ఉచిత భోజన సదుపాయాన్ని ప్రారంభి ంచామని విజయవం తంగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చేయూత ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. తమ సంస్థలో సుమారు 2500 మందికి పైగా సభ్యులు ఉన్నారని చెప్పారు అందరు సహకారంతో వైద్య ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రస్తావించారు.

# ఉగ్రదాడిని ఖండిస్తూ 2 నిమిషాలు మౌనం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక రామకృష్ణారావ్‌పేట, 32వ వార్డ్ మునగాలవారి వీధిలో రామాలయం గాంధీ విగ్రహం వద్ద నీలాపు సత్యనారాయణ రెడ్డి, నంబట్ల యల్లాజీ, కొయ్య రమణరెడ్డి, టైలర్ తేజ రమణ ఏర్పాటు చేసిన ప్రజాసభలో ఆహ్వానం మేరకు విచ్చేసిన కాకినాడ అసెంబ్లీ కన్వీనర్ గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ నెల 22వ తారీఖున జమ్ము-కాశ్మీర్ పెహెల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, చనిపోయినవారిని గుర్తుచేసుకుంటూ సంఘీ భావంగా సభలో 2నిమిషాలు మౌనం పాటించారు.ఈ సభలో మతాలకతీతంగా సభకు హాజరై సంఘీభావాన్ని ప్రకటించి ముక్త కంఠంతో ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వాన్ని బలపర్చడం పట్ల గట్టి సత్యనారాయణ హర్షాన్ని వ్యక్తపరిచారు. తమ బిజెపిలానే కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన మరియు ఇతర రాజకీయ పార్టీలు కూడా తమ కార్యక్రమాలతో సంఘీభావం ప్రకటించాలని అభిప్రాయపడ్డారు. ఈ సభలో వక్తలుగా నీలాపు సత్యనారాయణ రెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సభకు స్థానిక ప్రజలతో బాటు బిజేపి కాకినాడ కొ-కన్వీనర్ గంగాధర్, రాజకుమార్, షాజహాన్, చిట్టిబాబు,నూకరాజు,బుజ్జి మరియు బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ నృత్య దినోత్సవం'

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన అంతర్జాతీయ నృత్య దినోత్సవం సంధర్భంగా వాగ్ధేవి నృత్య కళాశాల స్థాపకురాలు, ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు కళ్యాణి తేజేశ్వరరావుని డా. అడ్డాల ఆధ్వ్యర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న జీన్-జార్జెస్ నోవెర్రే జన్మదినం సంధర్భంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం జరుపుకు ంటామని, ఆయన ఆధునిక బ్యాలెట్ యొక్క 'పితామహుడు' అని, ప్రపంచవ్యాప్తంగా ఈ



తేదీన జరిగే కార్యక్రమాలు మరియు ఉత్సవాల ద్వారా నృత్య విద్యను ప్రోత్సహించడానికి ఈ రోజు కృషి చేస్తుందని అన్నారు.చాలా రకాల నృత్యాలను ఏరోబిక్ వ్యాయామాలుగా పరిగణిం చవచ్చని, అవి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగల వని, బరువు నియంత్రణలో సహాయపడ తాయని, ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వంతో అనుబంధించబడిన ఇతర ప్రయోజ నాలను తీసుకురాగలవని తెలిపారు.

నృత్య సాధనలో మొత్తం శరీర కదలికలు ఉండటం వలన, శ్వాసక్రియ, రక్త ప్రసరణ మొదలైన శరీరంలోని వివిధ వ్యవస్థల మెరుగైన పనితీరును అందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను బాల్య దశ నుంచే శాస్త్రీయ నృత్యంలో శిక్షణ ఇప్పించినట్లయితే వారికి మంచి ఆరోగ్యం మరియు ఏకాగ్రత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు, డా.శ్రీవల్లి, డా.యేరూష, భవాని, తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే చందనోత్సవ పూజ

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అక్షయ తృతీయ సందరరేగా ఈనెల 30న స్థానిక గోడారిగుంట జర్నలిస్టు కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో చందనోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. ఆరోజు ఉదయం నిర్మల్యాభిషేకం అనంతరం శ్రీ రమా సహిత సత్యదేవ మరియు దాసాంజనేయ స్వామివార్లకు చందన లేపన అలంకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వివరించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనదలచినవారు 80740 53986 లో సంప్రదించవచ్చున్నారు. పూజా సమయములో వచ్చిన భక్తులకు స్వయంగా భగవంతునికి అర్పించిన చందనాన్ని ప్రసాదంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లుపై సమీక్ష:



**అల్లవరం, మేజర్ న్యూస్ :** 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం అల్లవరం మండలంలో 7 ఘాట్లు భక్తుల పుణ్య స్నానాల నిమిత్తం గుర్తించింది. బోడసకుర్రు, గోపాయ లంక, గోడి, గోడితిప్ప, బెండమూరు లంక, ఓడలరేవులో 2 ఘాట్స్ వద్ద భక్తుల సౌకర్యార్థం బారి కెడింగ్, లైటింగ్, పారిశుధ్య నిర్వహణ, షవర్ బాత్ ఏర్పాట్లు వంటివి ఏర్పాటు చేయుటకు ఆయా గ్రామాల సెక్రెటరీలు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ప్రణాళికలు అంచనాలు తయారు చేయాలని ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ ఆదేశించారు. మే నెల 1 న పంపిణీ చేయు పింఛన్ల సొమ్ము ఏప్రిల్ 30 న బ్యాంకు నుండి డ్రా చేసి మే 1న ఉదయం 7 గంటల నుండి ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేయాలని వెల్ఫేర్ అసిస్టెంట్స్ ను ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, స్పౌజ్ పింఛన్లు ఆన్లైన్ లో నమోదు తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శులు కృష్ణ, రాజ్ మోహన్, శ్రీనివాస్, ఆది శంకరం,డిజిటల్ అసిస్టెంట్స్,వెల్ఫేర్ అసిస్టెంట్స్,ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ శ్రామికుల హాజరు పరిశీలన



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** అల్లవరంలో కాలువ గట్టున ఉపాధి హామీ పనులు మంగళవారం ఉదయం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ పరిశీలించారు. శ్రామికుల మస్తర్‌లో హాజరు తనిఖీ చేయగ సవ్యంగానే ఉంది అని తెలిపారు. రైతులకు వరికోతలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్‌ను ఆదేశించారు.

# వేసవి శిక్షణ తరగతులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శాఖ గ్రంథాలయం రామకృష్ణారావుపేట కాకినాడ లైబ్రరీలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం భాగముగా ఉదయం ఎనిమిది గంటల నుంచి 9 గంటల వరకు పుస్తక పఠనం. కథలు రాయించడం జరిగినది. 9 గంటల నుండి 10 గంటల వరకు జీకే మరియు స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పడం జరిగినది. 11 గంటల వరకు చెప్పడం జరిగినది ఎస్.వి.రత్నం మాస్టారు, ప్రీతి మేడం, అడబాల హరి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి కే.రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగినది.

## "విజన్ టెక్" కంపెనీ ప్రాంగణ ఎంపికల్లో ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు హైదారాబాద్‌కు చెందిన ప్రముఖ విజన్ టెక్ (ఎడ్‌టెక్) కంపెనీ సంస్థ యాజమాన్యులు పైడా ఇంజనీరింగ్ కళాశాల మరియు ఐడియల్ డిగ్రీ కళాశాలలు విద్యుత్‌నగర్‌లో విడివిడిగా నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ప్రాంగణ ఎంపిక ఉద్యోగాలకు వివిధ కళాశాలల నుండి 160 మంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొనగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థీనీలు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. డిగ్రీ అర్హతతో ఉద్యోగాలకు ఎంపికైన 34 మంది విద్యార్థినిలకు రూ. 8,00,000 వార్షికవేతనంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ, సీనియర్ హెచ్.ఆర్. మేనేజర్ నీల్‌కమల్, హెచ్.ఆర్. జనరలిస్ట్ రాజ్యలక్ష్మీ, పి.గంగ, హెచ్‌ఆర్ అసోసియట్ నిర్ణయించారు. పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు మరియు అకడమిక్ కరిక్యులమ్‌కు మధ్యఉన్న అంతరాన్ని తగ్గించే విధంగా ఈ విజన్‌టెక్ జుస్‌వష్త్ర మరియు ూ× సొల్యూషన్స్ స్పేస్‌లో అగ్రగామిగా సైబర్‌టవర్ హైటెక్ సిటి హైదరాబాద్ నందు నెలకొని ఉంది అని అన్నారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పీ.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక విజన్ టెక్ ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యులలో ఉద్యోగాలు సాధించడం హర్షనియమని, వీరి విజయం వెనుక అపారమైన శ్రమ ఉందని ఉన్నారు.

ఈ ఇంటర్వ్యులలో 160 మంది విద్యార్థులు పాల్గోనగా ఒక్క కాకినాడ ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల నుండి 34 మంది విద్యార్థులు ఉద్యోగం సాధించడం గమనార్హం అని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ డా॥ ఎన్. సుగుణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యంశాలలో పాటు డిగ్రీ ప్రధమ సంవత్సరం నుండి క్యాంపస్ రిక్రుట్ మెంట్, సాఫ్ట్‌స్కిల్స్‌లో ఇచ్చిన ప్రత్యేక శిక్షణ ఉద్యోగం సాధించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. డిగ్రీ కళాశాలల చరిత్రలో ఎక్కడ లేని విధంగా విద్యార్థులకు మల్టీనేషనల్ ఉద్యోగాలు కల్పించటం కేవలం ఆదిత్యకే సాధ్యమని తెలియజేసారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన 34 మంది విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపక బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా॥ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ సుగుణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ శ్రీడా॥ బి.యి.వి.యల్ నాయుడు, ప్రిన్సిపాల్ కె.కరుణ, వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్స్ ఎస్.వి.ఎల్. నరసింహం, టి.చంద్రకళ, మరియు అధ్యాపకులు అభినందించారు.

# కాశ్మీర్‌లో ఉగ్రదాడులకు నిరసన



**– శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడులను నిరసిస్తూ మంగళవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక సినిమా సెంటర్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం టూరిస్టులపై ఉగ్ర దాడులు చాలా బాధకరమైన విషయమని దీనిపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉపాధ్యక్షులు ఎనుగంటి రామకృష్ణ, గౌరవాధ్యక్షులు పోతుల వీరన్న చౌదరిలు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం సరైన సమయంలో ఉగ్రదాడులకు సమాధానం చెపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గోపు సూరిబాబు, మావిరెడ్డి నెహ్రూ, బందారు మంగబాబు, సెక్రటరీ గడపా శివబాబు, కోశాధికారి పంచాది రామకృష్ణ, ఎలిశెట్టి కామరాజు, గ్రూప్ అడ్మిన్ కామన స్వామి, కవిశేఖర నీలం శ్రీను, కుంచె అచ్చారావు, నరేంద్రపురం సూరిబాబు, ఉల్లి సత్యనారాయణ, పలువురు భజన కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సినిమా రోడ్డు స్టేట్ బ్యాంకు చెందిన మీసాల గౌతం అనే యువకుని హత్య చేసిన సంఘటనలో నలుగురు ముద్దాయిలను కాకినాడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్ మంగళవారం తన కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా మనీష్ దేవరాజ్ పాటిల్ మాట్లాడుతూ 28 ఏళ్ల మీసాల గౌతమ్ నెల రోజుల నుంచి తను ప్రేమించిన అమ్మాయి ఇంటి వద్ద రేచర్లపేటలో ఉంటూ అక్కడ నుంచి తన ఆటోలో రొయ్యల కంపెనీలో పని చేసే వారిని ప్రతిరోజు విధులకు తీసుకెళ్లి తీసుకువస్తుంటారన్నారు. శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో గౌతం తన ఆటో దగ్గరికి వెళ్తుండగా ప్రకాష్ కిల్లీ కొట్టు దగ్గరకు వెళ్లేసరికి అతని స్నేహితులైన యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్‌లు గౌతమ్‌ను ఆపి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని అడిగితే గౌతం తన వద్ద డబ్బులు లేవని చెప్పారన్నారు. దీంతో వారు గౌతమ్‌తో గొడవపడి అతనిని చంపాలనే ఉద్దేశంతో ఆ నలుగురు పక్కనే ఉన్న కాంక్రీట్ సిమెంట్ రాళ్లతో లం.కొడకా అని గౌతమ్ తల పైన ముఖం పైన బలంగా కొట్టగా గౌతమ్ రక్తపు గాయాలతో అక్కడే పడిపోయారని చెప్పారు. గౌతం ప్రేమించిన అమ్మాయి, ఆమె తల్లి వచ్చి వెంటనే చికిత్స నిమిత్తం ఆటోలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా గౌతం చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం సమయంలో చనిపోయారన్నారు. ఈ విషయంపై మృతుడు చెల్లెలు దేవు గాయత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలించగా మంగళవారం మధ్యాహ్నం సమయంలో కాకినాడ సామర్ల కోట రోడ్డులో గల కోటిపల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర్లో వీరు ఉన్నారని సమాచారం వచ్చిందన్నారు. దాంతో యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్‌లను అరెస్టు చేసామని చెప్పారు. వీరు అంతా స్నేహితులని కేవలం మద్యం డబ్బుల కోసమే గౌతమ్‌ను చంపారని కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ సీఐ ఎం.అప్పలనాయుడు, ఎస్సై వి.కిషోర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**– ఎమ్మెల్యే శిరీష భాస్కర్లకు వినతి పత్రం అందించిన టీడీపీ నాయకులు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్లకు ఎటపాక మండలం పలు సమస్యలు మీద వినతి పత్రం అందించారు. ముఖ్యంగా నెల్లిపాక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. బుట్టాయిగూడెం సబ్ స్టేషన్ నుంచి నెల్లిపాక మీదుగా విద్యుత్ స్తంభాలు రాంగోపాల్ పురం పంచాయతీ నుంచి లక్ష్మీపురం పంచాయతీ వరకు కరెంటు స్తంభాలు జామాయిల్ తోటల్లో నుంచి ఉండటంవల్ల గాలి వాన వస్తే కరెంటు సమస్య వస్తుందని సుమారు 30 గ్రామాలు చీకటిలో ఉంటుందని జామాయిల్ తోటల్లో నుంచి ఉన్నటువంటి కరెంటు లైను స్తంభాలను నేషనల్ హైవే రోడ్డు పక్కగా కరెంట్ లైన్ ఏర్పాటు చేయాలని సుమారు 30 గ్రామాల ప్రజలకు కరెంటు సమస్య లేకుండా చేయాలని వినతిపత్రం అందించారు మరియు త్రిపుర పెంట వీడు పంచాయతీలో గొల్లగూడెం ప్రధాన రహదారి కలవార్టు గోదావరి వరదల కారణంగా కొట్టుకుపోయిందని దానిని నిర్మించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, దొంతు మంగేశ్వరరావు వైస్ ఎంపీపీ, కణితి మధు ఎస్టీసెల్ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి మాచినేని రాజేష్, ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్, బాచినేని మల్లేశ్వరరావు, తెలుగు యువత నాయకులు పాటి సంపత్, వల్లభనేని చందు, విజ్జగిరి రవితేజ, దొండపూడి రాంబాబు, బొల్లా పుల్లయ్య, దానే రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పాయింట్ వద్దకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 2025-26 పాఠశాల తెరిచే సమయానికి స్కూల్ పాయింట్ వద్దకు స్టూడెంట్ కిట్స్ అందుబాటులో ఉంటాయని, డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్రకు సంబం ధించి అన్ని రకాల స్టూడెంట్ కిట్స్ సరఫరా ప్రారంభించడం జరిగిం దని, స్టేట్ అబ్జర్వర్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం పెద్దా పురం పట్టణ స్థానిక ఎన్‌టిఆర్ నగర్‌లో గల రాజీవ్ కాలనీ యుపి ప్రభుత్వ పాఠశాల నందు పెద్దాపురం మండల స్టాక్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఇప్పటికే విద్యార్థుల నోట్‌బుక్స్ ప్రతీ మండల స్టాక్ పాయింట్స్‌కు సరఫరా చేయడం జరిగిందని, స్టాక్ పాయింట్ వద్ద అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డిస్ట్రిక్ట్ కమ్యూనిటి మొబైలైజేషన్ అధికారి చామంతి నాగేశ్వరరావు, ఇన్‌చార్జి డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ, ఎంఇఓ-2, వి.ఆర్.కె. చౌదరి, స్థానిక పాయింట్ ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా పాండురంగ విట్టల్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా బాధ్యతలు చేపట్టిన డా.ఎం.పాండురంగ విఠల్ మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పిఠాపురం మున్సిపల్ ఎజెండా కాపీలు కొందరికే...

**– నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం**

**– ఎజెండా కాపీలు అందరికీ అందకుండా పక్కా ప్లాన్**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** నేడు పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగనున్న నేపథ్యంలో... సమావేశానికి సంబంధించిన అజెండా కాపీలు కొందరికే అందేలా మున్సిపల్ అధికారులు జాగ్రత్తగా పడుతున్నట్టు తెలుస్తుంది. ఎజెండా కాపీలు రెండు రోజులు ముందుగానే ప్రశ్నించే వారికి అందిస్తే సమావేశం జరిగే సమయానికి అందులో ఉన్న లోపాలపై విచారించే అవకాశం ఉందని, సమావేశం జరిగినప్పుడు అడిగితే ఇవ్వొచ్చులే అనే ధోరణిలో పక్కా ప్లానింగ్‌తో మున్సిపల్ అధికారులు ఎజెండా కాపీలు అందరికీ అందకుండా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో పురపాలన పడకేసిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పిఠాపురం పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రతినెలా జరిగే మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు ఏకరువు పెట్టినా అదిఆసమావేశానికే పరిమితమవుతున్నా యని, కౌన్సిలర్లు చెప్పిన ప్రజా సమస్యలపై మున్సిపల్ అధికారులు కనీసం స్పందించడం లేదని ఆయా వార్డుల కౌన్సిలర్లు తరచూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఎటు చూసినా... అపారిశుద్ధ్యం తాండవిస్తుంది. మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాలు తూతూ మంత్రంగా నడుస్తున్నాయి. పట్టణ పరిధిలోని కొన్ని ప్రాంతాలు చుక్క నీటి కోసం అల్లాడుతున్నాయి. డ్రైనేజీలు, మురికి కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. పాడా కార్యాలయంలో అధికంగా మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన ఫిర్యాదులు వెల్లు వెత్తుతున్నా... వాటి పరిష్కారం దిశగా అధికారులు అడుగులు వేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమస్యలన్నింటి మీద సమావేశంలో కౌన్సిలర్లు ప్రశ్నించినా... ఆ సమయానికి అధికారులు ఏదో ఒకటి చెప్పి తప్పించుకోవడం సర్వ సాధారణంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నేడు జరగనున్న ఈ సమావేశంలో నైనా కౌన్సిలర్లు ప్రశ్నించే ప్రజా సమస్యలపై అధికారులు స్పందిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

# ఉపాధి యూనిట్లు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. నూతన ట్రైనీ కలెక్టర్ జే.మనిషాతో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఓసి/బీసీ వర్గాలకు సోలార్ రూఫ్ ఏర్పాటు, బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు రుణాలు మంజూరు ప్రక్రియ, ఉపాధి హామీ కూలీలకు బీమా నమోదు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో అర్హులైన వారందరికీ సోలార్ రూఫ్ ఏర్పాటు కృషి చేయాలన్నారు. ఈ పథకం కింద బీసీ/ఓసి వర్గాలలోని అర్హులైన లబ్ధిదారులకు, స్వయం ఉపాధి సంఘాల మహిళలకు అవగాహన కల్పించి బ్యాంకుల ద్వారా రుణాలు కలిపించాలన్నారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేలా రుణాలు మంజూరుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలందరికీ పీఎం సురక్ష, పీఎం జీవన్ జ్యోతి యోవజనల ద్వారా బీమా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. పీఎం సురక్షకి రూ.20, పీఎం జీవన్ జ్యోతికి రూ.436 ప్రిమియం ప్రతి ఉపాధి కూలీ చేత కట్టించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను ఉపాధి కూలీలు అందరూ సద్వినియోగం చేసుకునేలా నూరు శాతం ప్రీమియం చెల్లింపు ప్రక్రియ చేపట్టాలని ఏపీడీలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఆర్డీఏ పీడి జీ. శ్రీనివాసరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, డ్వామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కానూరు గ్రామ తెదేపా అధ్యక్షుడిగా ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

**పెరవలి,మేజర్‌న్యూస్:** నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు ఆదేశానుసారం కానూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాకలపూడి వీర్రాజు అధ్యక్షతన కానూరు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ఏప్రిల్ 28వ తేదీ సోమవారం జరిగింది. ఈ సమావేశంలో కానూరు గ్రామ తెదేపా అధ్యక్షునిగా ముళ్లపూడి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా యడ్ల కృష్ణమూర్తి, కార్యదర్శిగాకారింకిసత్యనారాయణ,కార్యవర్గ సభ్యులుగా జన్ని శ్రీనివాసు, గంధం దుర్గా బాబ్జి, కాసాని లక్ష్మి, సాధనాల చిన్న ప్రసాద్, భావన భాను, కొమ్మిశెట్టి వీర వెంకట నాగ దుర్గారావు,అనపర్తి వీర వెంకట సత్యనారా యణలు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాకలపూడి వీర్రాజు తెలియజేశారు.

# అంగన్వాడీల ఆధ్వర్యంలో కిశోర వికాసం సమ్మర్ స్పెషల్ కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామంలో ఏప్రిల్ 29 వ తేదీ మంగళవారం స్థానిక అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీల ఆధ్వర్యంలో కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలక్ష్మి, సెక్టార్ సూపర్వైజర్ వి సరోజినీ, ఖండవల్లి మహిళా పోలీస్ జి సుజాత, హెల్త్ డిపార్ట్మెంట్ కు చెందిన ఏఎన్ఎం పి దుర్గ లు హాజరై అంగన్వాడి లకు ఆయాలకు కిషోర బాలికలకు వారి తల్లితండ్రులకు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలియజేసి వారికి కొద్దిగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించాలని లింగ వివక్షత లేకుండా చూడాలని అబ్బాయిలను అమ్మాయిలను ఒకేలా పెంచాలని ఒకేలా చదివించాలని కోరారు. బాల్య వివాహాలను అడ్డుకోవాలని వివాహ వయసు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఫోన్ టాపింగులపై ఆడపిల్లలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. శారీరక మానసిక రుగ్మతల గురించి కిషోర బాలికలకు తల్లితండ్రులు విడమర్చి చెప్పాలని అందుకు తగ్గ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు చిన్న వయసులో వివాహాలు వల్ల జరిగే నష్టాలను, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన, ఆడపిల్లల అక్రమ రవాణా వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు, కిషోర బాలికలు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై మండిపడ్డ కౌన్సిల్ సభ్యులు

**– వాడిగా వేడిగా కౌన్సిల్ సమావేశం**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** అధికారులు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు సూచించారు. మంగళవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు విజ్ఞపు రాజశేఖర్, త్సలికి సత్యభాస్కరరావులు మాట్లాడుతూ పట్టణంలో పందుల బెడద, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు.

అలాగే పురపాలక సంఘంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఎంతమంది పనిచేస్తున్నారని విజ్జపు రాజశేఖర్ అడిగారు. దీనిపై మున్సిపల్ డిఇ దానికి సంబంధించి వివరాలు కౌన్సిల్ సభ్యులకు తెలియజేస్తానని సమాధానం ఇచ్చారు. శానిటేషన్‌కు ఉపయోగించే ఆటోలు పూర్తిస్థాయిలో ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఆర్డీఓ, డిఎస్‌పి, తహశీల్దార్ కార్యాలయాల గోడల మీద ఏర్పాటు చేసిన పెయింటింగ్స్ మున్సిపల్ నిధుల నుంచి కేటాయించడంతో పురపాలక సంఘం పేరు వేయించాలని, కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ తెలిపారు. చలివేంద్రాల నిర్వహణ అసంపూర్తిగా ఉందని, వాటి నిర్వహణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పలువురు కౌన్సిలర్లు కౌన్సిల్ అజెండాలోని పలు అంశాలు, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. దీనితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలో సమస్యలపై సమావేశంలో లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ప్రకాశరావు, ఆర్వో చంద్రశేఖరం, మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, ఏఇలు ఉమామహేశ్వరి, జాన్‌మోజెస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పురుషులూ పొదుపు చేయొచ్చు

**– మెప్మా సిఎంఎం భ్రమరాంబ**

**– పెద్దాపురంలో 71 గ్రూప్‌ల ఏర్పాటు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పొదుపు చేసే విధంగా పరుషులకు అవకాశం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, దానిలో భాగంగా, రాష్ట్ర, జిల్లా మెప్మా అధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలో 71 పురుష సంఘాలను ఏర్పాటు చేసినట్లు మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ తెలిపారు. ఈ సందర్బంగా ఆమె తెలుపుతూ పట్టణ ప్రాంతాలలో ఆచరణలోకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆదేశించడం జరిగిందని, పురుషులలో ఆర్థిక క్రమశిక్షణ పెంపొందించాలన్న లక్ష్యంగా ఈ గ్రూప్‌లను ఏర్పాటు చేయనున్నారని, దినసరి వేతనాలతో జీవించే కార్మికులను, తమ కష్టంతో కొంత సొమ్మును పొదుపు చేసే విధంగా ముందుకు తీసుకువెళ్ళాలన్న సంకల్పంతో పురుష రంగాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ గ్రూప్‌లో సభ్యులు కొంత మొత్తాన్ని పొదుపు చేసే మూడేళ్ళ అనంతరం రివాల్వింగ్ ఫండ్ ప్రభుత్వం అందజేస్తుందని, మహిళా సంఘాలకు అందించే విధంగా బ్యాంక్‌ల లింకేజి రుణాలను పురుష సంఘాలకు వర్తింపచేయనున్నారని, సంఘం నమోదై ఆరు నెలల తరువాత బ్యాంక్ రుణాలకు వెళ్ళే అవకాశం ఉంటుందని, కావున అర్హులైన పురుష సభ్యులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవలసినదిగా సిఎంఎం భ్రమరాంబ కోరారు.

# వేసవి సెలవుల్లో కాలాన్ని వృధా చేయవద్దు





**– పుస్తకాలు చదవడం,**
**చెస్ తదితర ఆటలతో మెదడుకు పదును పెట్టుకోవాలి**
**– బాలలకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్ హితవు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ దెందులూరు లోని మంగళవారం బాలికా సదన్‌ను సందర్శించారు.

ఈ గృహము నందు బాలలకు అందుకున్న సౌకర్యాలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసు కున్నారు.బాలలతో మమేకమైఅభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం అని ఉద్బోధించారు. వంటశాలలో వంటలను పరిశీలించి ఈ రోజుమెనూ ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల వేసవి సెలవుల్లో కాలాన్ని వృధా చేయకుండా జనరల్ నాలెడ్జి పుస్తకాలు చదవడం,చదరంగం ఆడటం మొదలైన కార్యకలాపాల వల్ల మెదడుకు పదును పెట్టుకోవాలని సూచించారు.సమయాన్ని వృధా చేసుకోకుండా సెల్‌ఫోన్లకు దూరంగా ఉండివిద్యలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.బాల్యం నుండి చదువుకోవాలనే తపన ఇష్టపడి చదివితే ఉన్నత చదువులకు ఎంతో దోహద పడుతుందని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు అన్నారు. ఈ కార్యక్రమంలో బాల సదన్ నిర్వహకులు, బాలలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## యస్‌సి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఇరగవరం మేజర్ న్యూస్ :** యస్ సి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు.బి.సి.కార్పొరేషన్ రుణాల ప్రక్రియ త్వరలో ముగియనుందని తెలిపారు. ప్రస్తుతం యస్. సి కార్పొరేషన్ ద్వారా పొందగోరువారు. దరఖాస్తు ప్రక్రియ తదితర వివరాలు సంబంధిత సచివాలయం నందు పొందుపర్చినట్లు చెప్పారు. ఆన్లైన్ నందు రేజిస్ట్రేషన్ చేసుకున్న దరఖాస్తుదారులు సంబంధిత ధ్రువపత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు.

## ఉత్తమ నాటికగా స్వేచ్ఛ



**యలమంచిలి, మేజర్ న్యూస్:** మండలంలోని. కొంతేరు యూత్. క్లబ్ నాటకపరిష త్ 43 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అఖిల భారత స్థాయి నాటిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శనగా విశ్వ శాంతి కల్చరల్ అసోషియేషన్ దారాబాద్ వారి స్వేచ్ఛ నాటిక ఉత్తమనాటికగా ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా శ్రీసాయిఆర్ట్స్ జనరల్ కోలుకులూరివా రి జనరల్ బోగీలు,తృతీయ ఉత్తమ ప్రదర్శనగా శ్రీ నటీ నట క్షేమ సమాఖ్య పాలకొల్లు అనూహ్యం ఏపికైనట్లు పరిషత్ అద్యక్షుడు అంబటి మురళీ కృష్ణ మంగళవారం స్టానికవిలేకరులకు తెలిపారు.

## మే 2న గిరిజనుల బంద్ సిపిఎం మద్దతు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** గిరిజన ప్రత్యేక డిఎస్ సికి ఆర్డినెన్స్ తీసుకురావాలని, ప్రభుత్వం జిఓ నెంబరు 3ను పునరుద్ధరించాలని, గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని కోరుతూ మే 2న గిరిజనులు చేపట్టనున్న బంద్ కు సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి నేడు ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో గిరిజన ప్రాంత నిరుద్యోగులకు కోసం ప్రత్యేక డిఎస్సి నిర్వహణకు ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల పర్యటన సమయంలో జిఓ నెంబరు 3ను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను నూటికి నూరుశాతం గిరిజనులకే ఇవ్వాలని, కానీ మైదాన ప్రాంతంలో ఉండేవారిని తీసుకెళ్లి షెడ్యూలు 5 ప్రాంతంలో ఉద్యోగాలు ఇస్తోందని తెలిపారు. 1200 మంది గిరిజనులను తొలగించి వారిస్థానంలో గిరిజనేతరులను తీసుకెళ్లి నియమిస్తోందని విమర్శించారు. కేటగిరైజేషన్ కోసం డిఎస్సి వాయిదా వేశామని చెప్పారని, గిరిజనులను వారి ప్రాంతంలో నియమించేందుకు ఎందుకు కేటగిరీ చేయలేదని ప్రశ్నించారు.

ఈ విషయంలో గిరిజనులు గందరగోళ పడుతున్నారని, తమకు జరుగుతున్న అన్యాయానికి మే2వ తేదీన బంద్ కు పిలుపు ఇచ్చారని, గిరిజనులు నిర్వహిస్తున్న న్యాయమైన ఆందోళనకు సిపిఎం మద్దతు ఇస్తుందని తెలిపారు. గిరిజనులు చేసే న్యాయమైన పోరాటానికి సిపిఎం అండగా ఉంటుందన్నారు.

## ఆర్యవైశ్యుల్లో ప్రాంతీయ విభేదాలు ?





**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** పాలకొల్లు ఆర్యవైశ్య సామాజిక వర్గంలో విభేదాల పర్వం మొదలైంది, స్థానికంగా ఉండే ఆర్యవైశ్యులు ఉన్నతమైన పదవులు, కులపరమైన పదవులు వారే దక్కించు కుంటున్నారని నెల్లూరు ప్రకాశం తెనాలి బాపట్ల ప్రాంతాల నుండి వచ్చిన ఆర్య వైశ్యులు తమకు స్థానిక సంస్థల్లో వివిధ దేవస్థానం ప్రముఖ స్థానాలలో పదవులు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తిరుగుబాటుకు సిద్ధమయ్యారని సమాచారం. అయితే పెద్దల ప్రమేయంతో మే 4వ తేదీన ఆర్యవైశ్య నూతన సంఘం కార్యవర్గం ఏర్పాటు కానుంది, పట్టణానికి చెందిన రేపాక ప్రవీణ్ భాను ఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షులుగా తీవ్ర ప్రయత్నం చేసుకున్నారు,ఇతర జిల్లాలకు చెందిన ఆర్య వైశ్యులు తెలనాకుల కోటేశ్వరరావు గడ్డి పోటీ ఇస్తున్నారు వీరి ఇరువురు మధ్య పోటీ నెలకొంది,

## నేడు గుడివాకలంక సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్ :** చాటపర్రు సెక్షన్‌లో ఉన్న 33/11 కెవి గుడివాకలంక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 33 కెవి కొత్త లైన్ పనుల నిమిత్తం ఈ నెల 30వ తేదీ బుధవారం ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 1.30గం.ల వరకు ఆ ఏరియా పరిదిలో గల గ్రామాలైన పైడిచింతపాడు, కొక్కిరైలంక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్ కె.ఎం. అంబేద్కర్ మంగళవారం తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## 2న ప్రధాని సభకు వెళ్లే ప్రజల కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలి





**భీమవరం,మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మే 2న గౌరవ ప్రధాని నరేంద్రమోదీ వస్తున్న క్రమంలో ప్రధాని సభకు వెళ్లేందు ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి రవాణా, తాగు నీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభ వేదికకు చేరుకోవడం వంటి సన్నాహక ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ సభకు జిల్లా నుండి 150 బస్సులలో 7,500 మంది తరలివెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి వెళ్ళే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, వైద్య సదుపాయము, ఆహారము అందించడంతోపాటు రాకపోకలకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాటులు చేయాలన్నారు. సకాలంలో సభకు హాజరయ్యేలా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఉదయం అల్పాహారం, స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, త్రాగునీరు ప్రతి బస్సుకు ఏర్పాటు చేయాలన్నారు.బస్సులను సిద్ధం చేయాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు,డిఆర్‌డిఏ పిడి ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాను నాయక్, డ్వామా పిడి కే సిహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ జిల్లా శాఖ ఛైర్మన్‌గా డా.ఎన్‌బిఎస్‌వి ప్రసాద్






ఏలూరు,మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో డిఆర్ఓ వి విశ్వేశ్వరరావు అధ్యక్షతన, రెడ్ క్రాస్ ఏపీ స్టేట్ బ్రాంచ్ అబ్జర్వర్ పిరామచంద్ర రాజు ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో రెడ్ క్రాస్ నూతన కమిటీ సభ్యులుగా 11మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఛైర్మన్గా డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్, వైస్ ఛైర్మన్‌గా జె సత్యనారాయణ రాజు, ట్రెజరర్ గా ఎన్ బ్రహ్మానందం, కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు,మునగాల మురళీకృష్ణ, కొత్త గుండు శ్రీనివాస్, మేతర అజయ్ బాబు,పెన్మత్స శ్రీరామరాజు, మోతే పల్లి చంద్రశేఖర్, బొల్లా లక్ష్మీనారాయణ,ఎం.వివిఎస్ నాగేశ్వరరావు రెడ్ క్రాస్ సభ్యులు చే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆడిటర్గా గురజాడ శ్రీకాంత్ ఎన్నికయ్యారు. జిల్లా రెవెన్యూ ఆఫీసర్ వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ,ఏపీ రెడ్ క్రాస్ అబ్జర్వర్ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఏపీ రాష్ట్ర శాఖ అబ్జర్వర్ పి రామచంద్ర రాజు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులతో త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలిసి రెడ్ క్రాస్ కార్యకలాపాలు, తదుపరి చేయబోయే సేవా కార్యక్రమాలు తదితర అంశాల గురించి మాట్లాడతామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి నీ నూతన కమిటీ సమక్షంలో సత్కరించారు. డిఆర్ఓ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గతంలో తాను కూడా రెడ్‌క్రాస్ సభ్యత్వం పొందానని, నూతనంగా ఎన్నికైన కమిటీ మంచి సేవా కార్యక్రమాలను చేయాలని వారికి అభినందనలు తెలిపారు.మాజీ రెడ్ క్రాస్ ఛైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలిపి, తన సహాయ సహకారాలు ఎప్పుడు కోరిన రెడ్‌క్రాస్ సొసైటీకి అందిస్తానని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల కోసం కృష్ణారెడ్డి నిర్మించిన షెడ్డును, రెడ్ క్రాస్ త్రాగునీరు కుళాయిని డిఆర్ఓ,ఏపీ రెడ్‌క్రాస్ అబ్జర్వర్ చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్వి నాంచారయ్య,డాక్టర్ ఆర్ఎస్ఆర్కె వరప్రసాదరావు, రెడ్ క్రాస్ గురజాడ శ్రీకాంత్,రెడ్ క్రాస్ సభ్యులు కడియాల కృష్ణారావు,కూచిపూడి సత్యనారాయణ,రేవూరి శివప్రసాద్, అడుసుమిల్లి నిర్మల,బిఆర్ సిహెచ్ నారాయణ తదితరులు హాజరయ్యారు

# పదో తరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

## – ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఈసంవత్సరం పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు.రంపచోడవరం మండలం ముసురుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఐటీడీఏ పివో సింహాచలం పరిశీలించారు. 2025 సంవత్సరంలో పదో తరగతి పరీక్షలలో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో ప్రత్యేక క్లాసులకు సంబంధించిన కేంద్రాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూఈసంవత్సరంపదో తరగతి లో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులకు భోజన, వసతితో సహా ప్రత్యేక క్లాసులు నిర్వహించి, ఆయా సబ్జెక్టులలో విద్యార్థులు పాస్ అయ్యే విధంగా ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటుచేసి సప్లమెంట్ పరీక్షల్లో పాస్ కావాలని సూచించారు. ఈవిధంగా పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో జాయిన్ కావడానికి దృష్టి పెట్టి పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో పాస్ అవ్వాలన్నారు.

**రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి**

రంపచోడవరం ఐటీడీఏ ప్రాంతం పరిధిలోని గిరిజన రైతులకు బ్యాంకులు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం సూచించారు. స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి క్యాంపు కార్యాలయం నుండి బ్యాంకు మేనేజర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులకు ఈ సంవత్సరం తొలకరి నాటికి వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని వివిధ బ్యాంకు అధికారులకు సూచించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు బ్యాంకులు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లింపులు జరిగితే ప్రతి సంవత్సరం తొలకరి పంటలకు బ్యాంకులు ద్వారా రుణాలు పొందవచ్చు అని ఆయన అన్నారు.

# మెగా డిఎస్‌సిని మార్పు చేయకపోతే రాష్ట్ర షెడ్యూల్ ప్రాంతంలో మే 2న బంద్

## – జేఏసీ నేతలు పిలుపు

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెగా డిఎస్సీ వల్ల ఏజెన్సీ ఆదివాసి బిడ్డలకు అన్యాయం జరుగుతుందని ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం మార్చుకుని 5షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు 100% ఉద్యోగ కల్పనకు ఏప్రిల్ 30 లోగ నిర్ణయం తీసుకొని ప్రకటించకపోతే మే 2న 5వ షెడ్యూల్ ప్రాంతం బందు నిర్వహించడం జరుగుతుందని ఆదివాసిజేఏసీ నేతలు పిలుపునిచ్చారు.మండలంలోని ముంజవరం గ్రామంలో ఆదివాసీ జేఏసీ కమిటీ రాష్ట్రప్రభుత్వం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకటన చేయడంతో 5వ. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగ యువతకు తీరని నష్టం వాటిల్లిందనిరాష్ట్ర స్థాయి ఆదివాసీ సంఘాల ఐక్యతతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో జీవో నెంబర్ 3బదులు నూటికి నూరు శాతం ఆదివాసీ నిరుద్యోగ యువతతో ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు కల్పిస్తానని నమ్మించి మాట తప్పడంతో రాష్ట్ర ప్రభుత్వనికి ఏప్రిల్ 30 నాటికి మెగా డి ఎస్ సి ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మార్పు చేసి ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఆదివాసీ ప్రాంతంలో నూటికి నూరు శాతం ఉద్యోగాలు కల్పించాలని డెడ్లయిన్ ప్రకటించినట్లు జేఏసీ నేతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంలో మార్పు లేని పక్షంలో 5వ రాష్ట్ర షెడ్యూల్ ప్రాంతం అంతాబంద్ చేస్తాం అని హెచ్చరించినా



రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు లేనందున మే 2న బంద్ జయప్రదం చేయుటకు అన్ని గ్రామాలలో ఉన్న నిరుద్యోగయువత, ఆదివాసీ మేధావులు, ప్రజా సంఘాలు, రైతులు ,మహిళాలు ప్రజా ప్రతి నిధులు పాల్గొని రాబోయే మన ఆదివాసీ యువతకు మంచి భవిష్యత్ కల్పనకు కృషి చేద్దాం అని బంద్ జరుపుటకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివాసి జేఏసీ నాయకులువంతు బాలకృష్ణ , తాము సూరిబాబు. గంప నాగరాజు. ఈపూరివెంకటరమణ. ఈక గాంధీ. బీరబోయిన రామకృష్ణ. గుమ్మడి ప్రసాద్. ఈక చిన్న నాగరాజు. కొనకం భీమరాజు.నాని. కాకర రామలక్ష్మి. లక్ష్మి. కొనకం వరలక్ష్మి. బాణం అప్పలకొండ. లోత పాపాయమ్మ. లోత చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఆదివాసులకు 100% ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయాలి



**చింతూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఆదివాసులకు 100% రిజర్వేషన్ కల్పించే జీవోకు చట్టబద్ధత కల్పించి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేస్తానని చెప్పిన వాగ్దానంను అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సీసం సురేష్ డిమాండ్ చేశారు.

మంగళవారం నాడు చింతూరులో గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగులు ఐక్యంగా మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులకు మినహాయింపు ఇచ్చి స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని చేస్తున్న పోరాటానికి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు, ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి రావడం లక్ష్యంగా ఆదివాసి నిరుద్యోగులకు ఆశలు కల్పించే ప్రకటన చేసి ఏజెన్సీవ్యాప్తంగా ఓట్లు రాబట్టుకొని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తను చేసిన వాగ్దానం విస్మరించడం తగదని అన్నారు, 1/70, షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు సంపూర్ణ అభివృద్ధికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించబడ్డాయని నేడు హక్కులను కాల రాయడం తగదని తక్షణమే ఏజెన్సీ టీచర్ పోస్టులను మెగా డీఎస్సీ నుంచి మినహాయింపు ఇచ్చి ఏజెన్సీ నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ ప్రకటన ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ఇచ్చిన పిలుపులో ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఏప్రిల్ 30న జరిగే ఐటీడీఏ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మే నెల 2న జరిగే ఏజెన్సీ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో గిరిజన నిరుద్యోగ యువత మరియు గిరిజన ప్రజానీకం పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొడియం లక్ష్మణ్, కూర సత్యనారాయణ, కారం సుబ్బారావు, పూసం రాంబాబు, మడకం పుల్లయ్య పాల్గొన్నారు.

# పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురంశాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.శ్రీనివాస్ విద్యార్థులకు గణితంలో మెళకువలు, సూత్రాలు, ప్రాథమిక భావనలు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్‌లో భాగంగా విభక్తులు, వర్తమాన కాలాలు, ఆర్టికల్స్ బోధించడం జరిగింది. అనంతరం గ్రంథాలయాధికారి పాలంకినాగరాజు విద్యార్థులకు చందమామ కథలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# యర్రవరంలో రీసర్వే పరిశీలించిన ఆర్డిఓ కె.శ్రీ రమణి



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** యర్రవరం గ్రామంలో భూ రీసర్వే ప్రక్రియను పెద్దాపురం ఆర్డీవో.కెశ్రీ రమణి మంగళవారం పరిశీలిం చారు. మొత్తం 11 టీముల పని విధానాన్ని స్థానిక ఎమ్మార్వో ను అడిగి తెలుసుకున్నారు. విలేజ్ బౌండ్రి సరిహద్దులు, 11 బ్లాక్‌ల సరిహద్దు పాయింట్ల వివరాలు పరిశీలించారు. సర్వే జరిగే ప్రదేశాలలో ప్రభుత్వ భూములను గుర్తించే దిశలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ పి ఓ ఎల్ ఆర్. ను పరిశీలించారు. రెవిన్యూ అధికారులు అందరూ రైతులకు అందుబాటులో ఉంటూ రీ సర్వే పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మార్వో కుశరాజు, రీ సర్వే డిటి సంధ్య, ఆర్ ఐ పొన్నాలు, వీఆర్వో లు మణికంఠ, అప్పారావు, శ్రీను, సత్య రావు, రమణ, సర్వేయర్లు సత్యనారాయణ,దుర్గాప్రసాద్, తదితరరెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో మే 3,4 తేదీల్లో జాబ్ మేళాలు



**రామచంద్రపురం,ఏప్రిల్ 29:** నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా మే 3,4 తేదీలలో రామచంద్రపురం కెవిఆర్ హాస్పిటల్ వద్దఉన్న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు రాష్ట్రకార్మికశాఖ మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

**3న తేదీన అపోలో ఫార్మసీలో ఇంటర్వ్యూలు**

బి ఫార్మసీ,డి ఫార్మసీ,ఎం.ఫార్మసీతో పాటు పి.సి.ఐ. సర్టిఫికెట్ కలిగిన 18 నుంచి 30 సంవత్సరాలు కలిగిన అభ్యర్థులకుర్స్. 12000 నుండి Rs.18000 జీతము మరియు ఇన్సెంటివ్స్ లభించే విధముగా ఫార్మసిస్ట్ గాను, 10th,ఇంటర్,డిగ్రీ చదివిన 18 నుంచి 30సంవత్సరాలు కలిగిన పురుషులకు రూ.12,600 మరియు ఇన్సెంటివ్స్ లభించే విధముగా ఫార్మసీ ట్రైనీ గాను ఉద్యోగాల కొరకు ఎంపికలు జరుగుతాయి. ఎంపికైన వారు రామచంద్రపురం, ద్రాక్షారామం, మండపేట, కాకినాడ, రాజమండ్రిలో పని చేయవలసి ఉంటుంది.**4వ తేదీన అపోలో హోమ్ హెల్త్ కేర్ లిమిటెడ్ ఇంటర్వ్యూలు** ఏ.ఎన్.ఎం / జి.ఎన్.ఎం / బిఎస్సి నర్సింగ్ / పోస్ట్ బిఎస్సి నర్సింగ్ / ఎం ఎస్సి నర్సింగ్ / జిడియె / డి.ఎం.పి. డబుల్యూ/ఎం.పి.హెచ్. డబుల్యూ,చదివిన 18 నుంచి 45సంవత్సరాల అభ్యర్థులకు విద్యార్హత మరియు అనుభవం ఆధారంగా నెలకు రూ. 9,000 నుంచి Rs.39,500/- జీతము లభించే విధముగా హోమ్ కేర్ నర్సులుగా ఎంపికలు నిర్వహించబడును.ఎంపిక అయిన వారికి భోజన,వసతి,రవాణా, ఇన్సూరెన్స్ సౌకర్యములతో పాటు హైదరాబాద్‌లో పని చేయవలసి ఉంటుంది.మరిన్ని వివరములకు 9515481671 ను సంప్రదించవలసిందిగా కోరడమైనది.